విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 01 ఆగష్టు 2025

# ఉమ్మడి అనంతపురం జిల్లా రైతు సమస్యలపై అనంత ప్రెస్‌మీట్

అనంతపురం, జూలై 31 (అనంత ప్రభ)

గత ఏడాది మారిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కోరల్లో చిక్కుకుంది. రైతాంగంపై వరుణుడి కటాక్షం లేదు.. పాలకుల కరుణ లేదు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉంది. కానీ ఈ ఏడాది కార్తెలు అయిపోయినా ఇప్పటి వరకు కేవలం 3.94 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగు చేశారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ 8 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసేవారు. కానీ నేడు 1.63 లక్షల ఎకరాల్లోనే విత్తనం సాగు చేశారు.

ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో ఆలోచన చేసే పరిస్థితి లేదు.

రైతాంగం, వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులపై జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆలోచన చేయకుండా కాలయాపన చేస్తున్నారు.

వ్యవసాయ అధికారుల నుంచి కలెక్టర్ వరకు కరువు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు.

"చంద్రబాబు వస్తూ వస్తూ వెంబడే కరువు తీసుకొస్తారు. కరువు%-%చంద్రబాబు కవలపిల్లలు. ఆనాడు అపరభగీరథుడు పైనుంచి గంగను తీసుకొచ్చినట్లు చంద్రబాబు ఎప్పుడొచ్చినా కరువు తీసుకొస్తాడు" అని రాయలసీమలో అంటుంటారు. గత ఏడాది, ఈ ఏడాది పరిస్థితులు చూస్తే అలాగే ఉంది.

తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నాయి. అవి సముద్రం పాలవుతున్నా ప్రణాళిక లేక పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు.

వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేది. చంద్రబాబు వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని నిబంధన పెట్టారు. బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినా చాలా మంది రైతులు



కట్టలేదు.

వైఎస్ జగన్ హయాంలో పీఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా కింద ఏటా రూ.13500 పెట్టుబడి సాయం అందజేశాం.

గత ఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రంతో కలిపి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది రైతుకు ఎగనామం పెట్టారు. ఈ ఏడాది కేంద్రంతో ముడిపెడుతున్నారు.

వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో దాదాపు 53 లక్షల 58 వేల మంది రైతులకు రైతు భరోసా అందజేశాం.

ఉమ్మడి అనంతపురంలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు 5 లక్షల 74 వేల మందికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేశాం.

కూటమి ప్రభుత్వంలో ఇప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత మందికి ఇస్తారో తెలియదు. రైతులు ఈ-కేవైసీ, ఎన్‌పీసీఐ లింక్ కష్టాలు పడుతున్నా అధికార యంత్రాంగానికి పట్టడం లేదు.

హెచ్ఎల్‌సీ కింద అక్కడక్కడా నాట్లు వేద్దామనుకుంటే ఎరువుల కొరత వేధిస్తోంది. రెండు నెలల క్రితమే మీడియా సమావేశంలో ఎరువుల ప్రస్తావన తెచ్చాం. కానీ ప్రభుత్వంలో స్పందన లేదు.

ఈ రోజు రైతాంగం బ్లాక్‌లో ఎరువులు కొంటున్న పరిస్థితి. అక్కరకు లేని ఫర్టిలైజర్స్ కొంటేనే ఎరువులు ఇస్తామంటున్న పరిస్థితి ఉంది. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతాంగాన్ని ముంచుతున్నారు.

ఓ వైపు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. బోర్లన్నీ ఎండిపోతున్నాయి. రిగ్గులు రేట్లు పెంచేశారు.

జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువ. ఆ రైతుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది.

ఇప్పటికైనా మంత్రులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయంపై సమీక్ష చేయండి.

గత ఏడాది ఖరీఫ్, రబీలో ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి తెస్తారా?

ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశం ఇంకా పెట్టలేదు. నీరు ఉన్నా తెచ్చుకోలేని పరిస్థితి ఉంది.

మేం రైతులు, ప్రజాసమస్యలపై మాట్లాడితే దూషించడం వరకే ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదు.

ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటనలకే పరిమితం కావద్దు. రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలి.

సంక్షేమ పథకాల్లో ఎలా కోతలు పెట్టాలా? అనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉంది. తల్లికి వందనం కూడా అలాగే చేశారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవలో కూడా కొర్రీలు పెట్టి రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు.

వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదు. రైతు భరోసా కేంద్రాలు ఉన్నా అక్కడ సిబ్బందిని వాడుకోని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది.

వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాల కారణంగా జిల్లాలో వలసలు తగ్గిపోయాయి. కానీ నేడు మళ్లీ వలసలు ప్రారంభం అయ్యే పరిస్థితులు ఉన్నాయి.

ప్రభుత్వం స్పందించకపోతే కలిసి వచ్చే పార్టీలు, రైతులతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నాం.

## కూడేరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ

కూడేరు, జూలై 31 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు గురువారం రోజున ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ వెంకట శివయ్య చారి సెకండ్ గ్రేట్ టీచరుగా 20 సంవత్సరాలు, ప్రాథమిక పాఠశాలలో 9 సంవత్సరాలు దాదాపుగా 30 సంవత్సరాలగా సుదీర్ఘంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థి విద్యార్థినీలకు ఉత్తమ విద్య బోధన అందించి కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది. ఉపాధ్యాయులుగా పదవి కాలం పూర్తి కావడంతో పదవి విరమణ కార్యక్రమానికి వెంకట శివయ్య చారి ఆహ్వానం మేరకు సన్మాన కార్యక్రమానికి రావడం జరిగింది. అధ్యాపకులు వెంకట శివయ్య చారి నాకు చిన్ననాటి నుండి చాలా స్నేహితుడిని ఆయన విద్యార్థి దశ నుండి ఉత్తమ విద్య నైపుణ్యత విలువల కలవాడని పదవి విరమణ సందర్భంగా ఆయన ప్రశాంతతను కోరుతూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని సిబిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఆకాంక్షించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పనిచేస్తు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి కి శాలవా ను కప్పి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణా ను మర్యాదపూర్వకంగా కలిసి క పాఠశాలలోని కొరతగా ఉన్నటువంటి సమస్యలను సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణా దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలోని విద్యార్థి విద్యార్థినీలకు సైన్స్ ల్యాబ్ ను మరియు భోజనం డైనింగ్ హాలును పాఠశాలలోని టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ కు విన్నవించగా పాఠశాలలో సమస్యలను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. అనంతరం ఈ పదవి విరమణ కార్యక్రమంలో సభా వేదికపై విద్య బోధన గీతాలతో సాంస్కృతిక కళా నృత్యాలతో పదవి విరమణ గీతాలను అలరించిన చిన్నారులకు ఎంపీడీవో కులాయి స్వామి, విద్యాధికారి మహమ్మద్ గౌస్



చేతులమీదుగా విద్యార్థినిలకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అనంతరం సభ అధ్యక్షురాలు హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యాబోధనలో మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులుగా గుర్తింపు కలవాడని ఆయన విద్యకు సంబంధించిన అన్ని విభాగాల్లో స్టేట్ బడి మెంబర్గా మరియు రిసోర్స్ పర్సన్ గా మరియు అన్ని వృత్తులలో నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులుగా పనిచేశారని అదే మారుగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు రెండు సంవత్సరాల పాటు విద్యార్థి, విద్యార్థినులకు ఉత్తమ విద్య బోధనను అందించడం జరిగిందని పాఠశాల నందు అధ్యాపకులు వెంకట శివయ్య చారి మంచి సేవా భావం కలవాడని మంచి వినయశీలుడుగా విద్యలో మంచి నైపుణ్యం కలవడం ఆమె అన్నారు. ఉపాధ్యాయుడిగా పదవి విరమణ అనేది కొంచెం బాధగా అనిపించినా పదవి విరమణ కావడం సర్వసాధారణమైన అని ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది ఉంటుందని ఆమె అన్నారు. అలాగే వెంకట శివయ్య పదవి విరమణ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, టీచర్లు విద్యార్థి విద్యార్థినీలు పదవి విరమణ వీడ్కోలను తెలియజేశారు

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై అనంత మండిపాటు

అనంతపురం, జూలై 31 (అనంత ప్రభ)

వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకుంటున్నారు. నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం.. కంచెలు వేయడం.. వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటి? ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు.

గతంలో చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇంత అధ్వానంగా ఎప్పుడూ చూడలేదు. అప్పుడెప్పుడో కరెంట్ చార్జీలపై ప్రజలు ఆందోళనలు చేస్తే గుర్రాలతో తొక్కించారు.

వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు

దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరు.

జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతే..

ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

ఐఏఎస్, ఐపీఎస్‌లు స్వతంత్రంగా పని చేయండి. మీరు వారి చెప్పుచేతల్లోకి వెళితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న



కుట్రలతోనే అక్రమ అరెస్టులు.. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారు.

అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భయపడదు.

నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోంది.

వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే.. 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారు?

ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.

పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు సంకల్ప అభివృద్ధి కి జై... మీడియా వివక్షతను గుర్తించండి...

కళ్యాణదుర్గం, జూలై 31 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గానికి మన ప్రియతమ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రావడం ప్రత్యేకించి నియోజకవర్గంలో నీ ప్రజలకు అదృష్టంగానే భావిస్తున్నామని అన్న సురేంద్రబాబు నియోజక వర్గం పట్ల తీసుకుంటున్న అభివృద్ధి జాగ్రత్తలను మనమందరం సమిష్టిగా ఎమ్మెల్యేకు చేదోడు వాదోడుగా ఉంటూ అభివృద్ధి కోసం పాటుపడతామని కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు కళ్యాణదుర్గం రాయదుర్గం ప్రాంతంలోని ప్రజలకు జీవనాడి అయినా బిటిపి ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టడం మొదటి సంకేతంగా భావిస్తూ బిటిపి ప్రాజెక్టు పనులు నిధులు విడుదల ఆలస్యమైనప్పటికీ తమ సొంత నిధులతో పనులు ప్రారంభిస్తున్నారని మన మంత్రివర్యులు కొల్లు పార్థసారథి తెలియజేయడంతెలిసిందే ఇలాంటి అభివృద్ధి కోసం పాటుపడుతున్న మన ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి కొన్ని చిట్కాలు లోపాలుగా కనబడుతున్నాయి ఇందుకు ఉదాహరణంగా కనీస వేతనాలు లేకుండా ప్రచార నిమిత్తం కోసం పాటు పడుతున్న నిరుద్యోగ మీడియా కు సంబంధించిన విషయాల పట్ల ఎమ్మెల్యే గారు దృష్టి సారించకపోవడం బాధాకరం అయితే దీంట్లో కళ్యాణదుర్గానికి సంబంధించి అసలు ముతలబు ఏమిటంటే నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి సంబంధించి మీడియా ప్రచార కార్యక్రమాలపై మీడియా తరపున అనంతపురానికి చెందిన శ్రీనివాసులు గారిని అంతర్గతంగా పెట్టుకోవడం ఎమ్మెల్యే గారి ప్రచార కార్యక్రమాలపై మీడియాకు సమాచార విషయాలను అందజేయడం ఆయనపై ఉంచారు అయితే ఇక్కడ మీడియా సమాచారం పట్ల శ్రీనివాసులు అంతర్గత విషయాలపై దృష్టి సారిస్తూ తనకు నచ్చిన మీడియా పట్ల దృష్టి సారిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని గత ఎన్నికల ముందు నుంచి కూడా శ్రీనివాసుల పట్ల ఆరోపణలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం ఇటువంటి సందర్భాలను దృష్టిలో పెట్టుకొని మన ప్రియతమ ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం మీడియా పట్ల దృష్టి సారించి కనీస జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుం దేమోనని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేగారికి విజ్ఞప్తి చేస్తూ ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ తానే ఆధిపత్యంగా చలామణి అవుతున్న వారి పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది



## పదవీ విరమణ పొందిన పుష్పాంజలి ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం





యాడికి, జూలై 31 (అనంత ప్రభ)

పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పుష్పాంజలి మేడం గారిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విశ్రాంత ఉపాధ్యాయులు, తదితరులు మాట్లాడుతూ పుష్పాంజలి గారు ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాణించి అంకితభావంతో 29 సంవత్సరాలు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తిలో రాణించాలని, విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 31వ తేదీన పదవీ విరమణ చేయాలి అని తలచి ఆమె పదవ తరగతి విద్యార్థులకు ఆమె బోధించు సబ్జెక్టును జనవరి 2026లో సిలబస్ పూర్తి చేయాలి కానీ తను పదవీ విరమణ చేస్తున్నాను, కొత్త ఉపాధ్యాయులు రాకపోతే విద్యార్థులు ఇబ్బందులు పడతారు అని ముందుగానే జూలై మూడో వారంలోనే సిలబస్ను పూర్తి చేసిందని, విద్యార్థులపై ఆమెకున్న శ్రద్ధ మనకు తెలుస్తుంది అన్నారు. అనంతరం పుష్పాంజలి నాగభూషణ్ రెడ్డి దంపతులను చవ్వా గోపాల్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, ఇతర మండలాల ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, కుండా చౌడమ్మ, సుందర్ రావు, జయ ప్రసాద్ మరియు వారి బంధుమిత్రులు పాల్గొన్నారు

AP 4PG 01 08 2025 FRIDAY qxp_Layout 1 01-08-2025 05:21 AM Page 2



## పలు వివాహాలకు హాజరైన టిడిపి నాయకులు



యాడికి, జూలై 31 (అనంత ప్రభ)

తాడపత్రి పట్టణం రవితేజ ఫంక్షన్ హాల్ లో యాడికి ఎంపీడీవో వీర్రాజు కుమార్తె వివాహ వేడుకలలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యాడికి మండల కేంద్రంలోని పలు వివాహాలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడుతో కలసి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దడియాల ఆది, నరసింహచౌదరి, తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠరెడ్డి, బొట్టు శేఖర్, సిపిఐ నాయకులు నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అల్లిపిరా భజన మందిరానికి భూమి పూజ



యాడికి, జూలై 31 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రం లింకు రోడ్డు సమీపంలో గుడికల్లు శ్రీ అల్లి పీరా భజన మందిరానికి యాడికి మండల కేంద్రానికి చెందిన చారుగుండ్ల వెంకటరమణ, రాయలచెరువు గ్రామానికి చెందిన హాజీవలీ 25 సెంట్ల స్థలాన్ని గుడికల్లు శ్రీ అల్లిపీరా భజన మందిరానికి స్థలాన్ని దానంగా ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం స్థలదాతలు, భక్తులతో కలిసి భజన మందిరానికి భూమి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ గౌడ్, కోదండ రాముడు, ఆదినారాయణ, రామ్మూర్తి నాయుడు, నబి రసూల్, బండారు రాఘవ, మహేశ్వర్ రెడ్డి , సిలార్ సాబ్, దస్తగిరి పాల్గొన్నారు

## రాయల చెరువులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



యాడికి, జూలై 31 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి తలారి నాగేష్, కోన వెంకట శివారెడ్డి, రషీద్, జగదీశ్వర్ నాయుడు, జిలాన్ భాష, ఉపేంద్ర గౌడ్, రంగనాథ్, అనిల్, భాష, మూల హనుమంతురెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండమీదకు నూతన రహదారిని ఏర్పాటు ముమ్మరం.



కనగానపల్లి, జూలై 30 (అనంత ప్రభ)

చంద్ర చర్ల గ్రామ శివారులలో 393 సర్వే నంబర్ గల భూమి యందు రాయపాటి శ్రీరాములు , రాగాటి కొండయ్య కుమారుడు మహేష్ వచ్చి దౌర్జన్యం చేశారు .ఇంతకు మునుపే పెనుగొండ కోర్టు నందు ఓ ఎస్ నెంబర్ 35 బార్ 20 24 ఓ ఎస్ నంబర్ గల భూమియందు రాగాటి కొండయ్య మహేష్, శ్రీరాములు దౌర్జన్యం చేసి కొలిపియాలనుకున్నారు. అందుకు ప్రైవేటు వ్యక్తులతో మీడియాపై దౌర్జన్యం చేశారు. అతను వీడియో చిత్రి- స్తుండగా దుర్భాషలాడారు ఎవడ్రా మీరు ఈ భూమిలో మీకేం పని అని దుర్భాషలాడారు ఈ భూమికి కొండయ్య కొండయ్య గారి మహేష్ ఈ భూమికి సంబంధం లేదు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో లింకు పెట్టుకొని లేని భూముల్ని ఎక్కువ అమ్ముతున్నాడు. ఎక్కువ పాస్బుక్కులు మరియు రిజిస్ట్రేషన్ చేపిస్తున్నాడు కనుక ఇతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జూలై 31 (అనంత ప్రభ)

తిరుమలలో వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. మంచి వర్షాలు కురిసి శింగనమల నియోజకవర్గ రైతుల పుష్కలంగా పంటలు పండించుకునేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పదవీ విరమణ చేసిన అనంతపురం నాల్గవ పట్టణ ఎస్సై కు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా సన్మానం



అనంతపురం, జూలై 31 (అనంత ప్రభ)

అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై అల్లాబకాష్ కు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారి చేతుల మీదుగా ఈరోజు సన్మానం చేశారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.

పోలీసుశాఖలో 1984 సం. అడుగుపెట్టి కానిస్టేబుల్ నుండీ ఎస్సై వరకు అల్లాబకాష్ చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు.

నాలుగు దశాబ్దాలకు పైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ గారు

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ మరియు రిటైర్డ్ అయిన ఎస్సై అల్లాబకాష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించిన మంత్రి సత్యకుమార్



పుట్టపర్తి, జూలై 31 (అనంత ప్రభ)

భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ గురువారం నాడు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయానికి పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆత్మీయంగా స్వాగతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గపు ప్రత్యేకతను ప్రతిబింబించే అందమైన పట్టు వస్త్రాలు మరియు నిమ్మలకుంట గ్రామంలో త- యారయ్యే ప్రసిద్ధి పొందిన వాల్ హంగింగ్ లెదర్ పెప్పెట్లు (చర్మ కళా ఉత్పత్తులు) బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనేక మంది ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాధవ్ గారికి అందించిన ఈ బహుమతులు ధర్మవరం ప్రాంత కళ, సంప్రదాయాల ప్రతీకగా నిలిచాయి. ముఖ్యంగా నిమ్మలకుంట చర్మ కళా ఉత్పత్తులు భారతీయ హస్తకళల గొప్పతనాన్ని చూపిస్తాయనీ, బీజేపీ నాయకత్వం స్థానిక కళలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని సత్య కుమార్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పి.వి.ఎన్. మాధవ్, జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి అన్ని సా- ధ్యిల్లో కృషి చేస్తానని తెలిపారు. ధర్మవరం నుంచి తమకు అందిన ఆదరణ తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు

## 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



యాడికి, జూలై 31 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ పిలుపునిచ్చారు. యాడికి మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో సిపిఐ పార్టీ నాయకులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకట రాముడు యాదవ్, జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల క్రితమే భారతీయులను బ్రిటీష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని, కుల వివక్ష, మతం, మూఢ విశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదోలేందుకు వీరోచిత పోరాటాలు నడిపిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో ఆవిర్భావం రోజు నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం, సోషలిజం స్థాపన, కష్ట జీవుల రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏకైక రాజకీయ పార్టీ అని, నిత్యం ప్రజల పక్షాన నిలబడి, కార్మికుల, కర్షకుల, కష్టజీవుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేస్తున్నది. అనంతపురం జిల్లాలో కరువు నివారణ, సాగునీరు, త్రాగునీరు సాధించడం కోసం అనేక నీటి ప్రా- జెక్టుల నిర్మాణానికి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ, అనంతపురం జిల్లాలో ఉద్యోగ, కార్మిక సమస్యల సాధన, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు, శాశ్వత పని ఉన్నచోట శాశ్వత ఉద్యోగాల కల్పన, రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరలకు ప్రత్యేక చట్టం, వ్యవసాయ రుణాల రద్దు, మహిళా సాధికారత, మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాల నిర్మూలన, విద్యారంగ సమస్యల పరిష్కారం, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన తదితర సమస్యలపై అనునిత్యం పోరాటం కొనసాగిస్తున్న సిపిఐ , జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్ లో ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసేందుకు, ప్రజాందోళనలకు ప్రజలను సమాయత్తం చేసేందుకు అనంతపురం జిల్లా సిపిఐ 25వ మహాసభలు ఆగస్టు 12,13 తేదీలలో అనంతపురంలో జరగనున్న జిల్లా మహాసభలకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ నాయకులు గరిడి శివన్న, నబి రసూల్ పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా దేగల వారి పెళ్లి వేడుకలు



శింగనమల, జూలై 31 (అనంత ప్రభ)

అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి కుమార్తె లావణ్య వెడ్స్ శివ వివాహ వేడుక అనంతపురంలోని బల్ల కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు.మాజీ ఎమ్మెల్సీ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ సింగనమల నియోజకవర్గం ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడుగారు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు రామలింగారెడ్డి గాజుల అదేన్న తలారి ఆదినారాయణ పర్వతనేని శ్రీధర్ బాబు మాజీ మంత్రివర్యులు శమంతకమణి మాజీ ఎమ్మెల్యే యామిని బాల బలపనూరు అశోక్ వైసీపీ నాయకులు మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## పేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.



ఉరవకొండ , జూలై 31 (అనంత ప్రభ)

గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో రవి ప్రసాద్ పేర్కొన్నారు. పి 4 ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగ్యస్వామ్యం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని లత్త వరం బంగారు కుటుంబాన్ని ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించారు. మ్యాపింగ్ లో పేర్లు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ- స్తులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పోషణ చట్టం 2007 పై అవగాహన కల్పించాలి.




పుట్టపర్తి, జూలై 31 (అనంత ప్రభ)

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ కుమార్ గారి అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీ సమావేశం మరియు జిల్లా అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది.

## అభివృద్ధి కి అడ్డం... పదవితో పబ్బం,



ఆత్మకూరు, జూలై 31 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మొన్న జరగబోయే జరిగినటువంటి సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) గా మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన అబివృద్ధి, పనులకు అడ్డంకిగా మారి... పదవితో పబ్బం గడుపుకుంటున్నారే తప్ప మీరు ప్రజలకు చేసింది ఏమీ లేదని మండల కన్వీనర్ బోయిన శ్రీనివాసులు అన్నారు. మండలంలో తెదేపా చేస్తున్న పలు సంక్షేమానికి కార్యక్రమాలకు అడ్డుకట్టు వేస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కరించాలని సభాధ్యక్షులు దృష్టికి అధికార పార్టీగా తీసుకువెళ్లదాంతో టిడిపి నాయకులపై మండల అధికారులపై విరుచుకుపడడమేంటని వారు ప్రశ్నించారు. తేదేపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి మండల అభివృద్ధి లక్ష్యంగా, ప్రజా సమస్యలే ప్రధానంగా తెదేపా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఉంటే అభివృద్ధి చేసినటువంటి పనులకు తీర్మానాలను ఆమోదించకపోవడంతో నిధుల అనుమతికి అడ్డుకట్ట వేయడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే నాయకులు గానీ కాంట్రాక్టర్లు గాని అభివృద్ధి పనులు చేయడానికి సాహసించలేకపోతున్నారని మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు అన్నారు. ఒక మండల ఎంపీపీ గా మండలాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రజల అభివృద్ధి కి అడ్డంగా మారడంలో మీ అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. నాడు 2019 లో రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గాలి బాగా పిస్తునడంతో అప్పటి వైసిపి ముఖ్యమంత్రి పదవి చేపట్టింది. దాంతో ఆత్మకూరు మండల కేంద్రం నుండి ఒక వైసీపీ నాయకుడు పేరు ప్రతిష్టలు బలంగా వినిపించడంతో స్థానిక సంస్థల్లో చోటు కల్పించారు. ఆ విషయం మింగుడు పడని ఆమె రాజకీయ అవతారమెత్తలని ఎలాగైనా స్థానిక సంస్థల్లో చోటు దక్కించుకొని మండల పదవి చేపట్టాలనుకున్నారామే...ఆ క్రమంలో నే మండల కేంద్రంలోని వైసిపి వర్గానికి చెందిన ఒక బలమైన నాయకుడు స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసిన స్థానంలో ఓటమిని సవి చూడడంతో ఎలాగైనా మండల పదవి చేపట్టాలని సామాజిక వర్గాన్ని అడ్డు పెట్టుకున్నారమే... అంతలోనే ఆ ఇంటి పెద్దాయన అయ్యా... అయ్యా..మా ఇంట్లో ఆ టెక్కు... బీటెక్ పూర్తి చేసిన వారు ఉన్నారంటూ మా సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎన్ని ఉన్నాయని బహిరంగంగా ప్రగల్భాల పలుకుతూ. మాకు ఎంపీటీసీ స్థానాన్ని కల్పించాలంటూ ఆ నాయకుడు ప్రసన్నం చేసుకోని ఇంటి ముందు చెక్కర్లు కొడుతూ... పార్టీ ప్రోగ్రాంలో ఫోటోలకు ఫోజులిస్తూ.. నేనే నాయకురాలు అన్నట్లు ప్రజలకు పిచ్చి భ్రమలు కల్పించి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో టికెట్ కొట్టేసి.. అరకోర విజయంతో మండల స్థాయి అధికరాన్ని చేపట్టారామే... ఇంకేముంది మనఆమెకు పదవిపై మోజు పుట్టుకొచ్చింది. దాంతో అడిగేది ఎవరు అంత మా ఇష్టం అన్నట్టుగా పెత్తనం చేలాఇస్తూ... గ్రూప్ 2 మండల అధికారులు సైతం ఆమె దాటికి బెంబేలెత్తుతున్నారు. ఈమె పార్టీ అధికారంలో ఉ న్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదు కానీ... పార్టీ పోయిన తర్వాత ముసలి కన్నీరు కారుస్తూ ఉన్నపలంగా పదవిపై ఆమెకు మోజు పుట్టకొచ్చింది.

ఆత్మకూరు మండలంలో ఎంపీపీ నాది, ఎంపీడీఓ కార్యాలయం నాది, నేను చెప్పినట్టు వినాలని, ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అధికారులను సైతం దెబ్బతీస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు చెబుతూ.. అంతా నా మాటే వినాలి అన్న దూరహంకార ధోరణి ఆ ఎంపీపీ కే చెల్లుతుందిని వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎన్నో నిందలు మోపుతున్న మీ ప్రవర్తన మాత్రం హాస్యాస్పదంగా ఉందని మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు అన్నారు.

## అంకితభావంతో పనిచేశారు..మీ సేవలు చిరస్మరణీయం...



పుట్టపర్తి, జూలై 31 (అనంత ప్రభ)
అంకితభావం నిబద్ధతతో జిల్లా పోలీస్ కార్యాలయంలో, డిపిఓలో , పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని, జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిపిఓలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేసి పదవి విరమణ పొందిన నాగరాజు నిజిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ గారు శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి బాగా సహకరించి తన విధులు చక్కగా నిర్వహించారని , మీరు అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో మీరు అందించిన సేవలు ఉద్యోగులందరూ పెట్టుకోవాలన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. సహచర ఉద్యోగులందరూ ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో, ఏవో సుజాత, సూపర్డెంట్ లు మల్లికార్జున సరస్వతి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, సీసీ చిరంజీవి ,డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు ,ఆర్.ఐ లు వలి ,మహేష్ ఉమ్మడి జిల్లాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గవిమఠం ఆస్తులు ఎక్కడున్నా కాపాడటమే లక్ష్యం : ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి

ఉరవకొండ, జూలై 31 (అనంత ప్రభ)
గవి మఠానికి చెందిన ఆస్తులు ఎక్కడున్నా కాపాడటమే తన లక్ష్యమని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి అన్నారు. స్థానిక గవి మఠంలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి మాట్లాడుతూ

గరీమటానిక్ చెందిన ఆస్తుల పరిరక్షణ కోసం అప్పటి ఎండోమెంట్ కమిషనర్ ఉత్తరాధికారికి బాధ్యతలు అప్పగించారన్నారు

ఎందుకు నెలకు 12000 చొప్పున గౌరవ వేతనం ప్రకటించారు. తన గురుతర బాధ్యతగా భావించి 2018 నుంచి ఇప్పటిదాకా ఆస్తులను పరిరక్షించినట్లు డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి తెలిపారు

కర్ణాటక రాష్ట్రం లోని చిత్రదుర్గ్ జిల్లా కృష్ణా రాజపురం లో ఉన్న (సర్వే నెంబర్ 39) 10 ఎకరాల వ్యవసాయ భూమిని గవిమఠం శాఖ కు సంబంధించిన జాగీ రు బుడ్డనహళ్లి అర్చకులకు ధూపదీప నైవేద్యానికి ఇచ్చిన భూమిని 2003 వ సంవత్సరం లో అక్కడి రెవెన్యూ కార్యాలయంలో అక్రమంగా తమ పేరు మీదకు మార్చుకున్నట్లు తెలిసింది. వెంటనే అక్కడి రెవెన్యూ, ఉన్నతాధికారుల



దృష్టికి సాక్షాధారాలతో సహా ఈ ఆస్తి ఉరవకొండ గవిమఠం సంస్థానముకు చెందినదిగా నిరూపించిన్నట్లు తెలిపారు..అర్చకులు కేవలం అనుభవదారులే గాని పేరు మార్చుకోవడం,విక్రయించడానికి గాని వీలు లేదని అధికారులు స్పష్టం చేస్తూ 2025 వ సంవత్సరం (15.07.2025) అర్చకుల పేరు మీద ఉన్న రికార్డులను రద్దు పరుస్తూ అదే స్థానంలో ఉరవకొండ గవిమఠం పేరును మార్చినట్లు చెప్పారు.

కర్ణాటక రాష్ట్రంలోని దాదాపు కోటి రూపాయల విలువైన గవిమఠం సంస్థాన భూమిని అక్రమార్కుల చెర నుండి కాపాడిన ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి కృషి కి నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం హర్షం వ్యక్తం చేశారు.

ఇది ఇలా ఉంటే: ఇంట గెలిచి రచ్చ గెలవాలని భక్తుల ఆందోళన వ్యక్తం చేశారు దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న కసాపురం ఈవో మల్లికార్జున 22 ఎకరాల భూమిని చేళ్ళగురికి లో తన పేరి ట తన కుటుంబ సభ్యుల పేరిట అధికార దుర్వినియోగానికి పాల్పడి అడ్డగోలుగా మార్పులు చేయించి రిజిస్ట్రేషన్ చేయించుకొని సొంత భూమి లాగా తన కుటుంబ సభ్యుల పేరిట మార్చుకున్నారు. అయితే ఆ భూ విషయంలో రద్దు కోసం ఉత్తరాధికారి చేసిన ప్రయత్నాలేవీ లేవని భక్తులు ఆరోపించారు. కాగా గయ్మట సంస్థాన ఆవరణంలో ఉన్న ఎడిషన్ పాఠశాలను ఏజెంట్ రాజన్న అక్రమంగా అమ్ముకున్నారు. దీనిని తిరిగి ఇద్దరు వ్యక్తులు లక్షలాది రూపాయలకు తిరిగి గుడ్ విల్ కు అమ్ముకున్నారు. ఈ విషయాన్ని గోవిమత ఆస్తుల పరిరక్షకుడైన ఉత్తరాధికారి చేపట్టినచర్యలు నామ మాత్రమే. కోట్లాది రూపాయలు విలువచేసే గవి మట భూముల, స్థల అక్రమాలపై చర్యలు తీసుకుంటే భక్తులు ప్రజలు హర్షిస్తారు. వీటి పైన ఉత్తరాధికారి ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాటిల్ నాగన్న గౌడ్,కార్యదర్శి పాటిల్ నిరంజన్ గౌడ్,రాకెట్ల మఠం వీరేశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు









## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. దయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే



రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి
మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి
బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం
నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి
బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.



అలసట తగ్గి...
బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.


చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

AP 4PG 01 08 2025 FRIDAY qxp_Layout 1 01-08-2025 05:21 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com